సమావేశంలో పాల్గొన్న నాయకులు

రైతు, కార్మికుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల, కార్మికుల నడ్డి విరుస్తున్నాయని కరువు సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య విమర్శించారు. శనివారం పట్టణంలోని సిమ్ ట్రీ హోటల్లో ప్రజా సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక విధానాలకు నిరసనగా విజయవాడలో ఈనెల 26, 27, 28 తేదీలలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఢిల్లీలో 13 నెలలు రైతులు ధర్నాలు చేస్తే మోడీ పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు చట్టాలను 4 కోడ్లుగా విభజించి 29 చట్టాలను రద్దు చేశారన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధం అయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం 18 జిల్లాలను మాత్రమే కరువు జిల్లాలుగా ప్రకటించిందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట ప్రధానమైనదని తీవ్ర వర్షాభావం వల్ల పంట పూర్తిగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ. 50 వేలు చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. వ్యవసాయం తరువాత ఎక్కువగా చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య సాయి జిల్లాలో 18 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని మిగిలిన 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు కమ్ముకొచ్చినా స్థానిక శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎంపీ, ఇన్ఛార్జి మంత్రులు దీనిపై నోరు మెదపలేదని విమర్శించారు. వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 7వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు వేమయ్య యాదవ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిపిఎం రైతు సంఘం అధ్యక్షులు పెద్దన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, జంగాలపల్లి పెద్దన్న, పైపల్లి గంగాద్రి, బ్యాళ్ల అంజి పాల్గొన్నారు.

భూనిర్వాసిత దళితులకు న్యాయం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

సమస్యను మంత్రికి వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

నాసన్,బెల్ కంపెనీల కోసం కోసం 1050 ఎకరాలు భూమిని కోల్పోయిన గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలో వందలాది దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. నాసన్ కంపెనీ పనులను పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసిన సిపిఎం నాయకులు నిర్వాసితుల సమస్యలను వివరించారు. భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం రూపంలో దళితులకు రూ.2.40లక్షలు బీసీలకు రూ. 5. 40 లక్షలు, ఓసీలకు రూ.10,40లక్షలు ఇచ్చారన్నారు. ఇచ్చిన నష్టపరిహారం లో కూడా దళితులకు తక్కువ ఇచ్చి వివక్ష చూపారని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. పునరావాసం కోసం దళితులు 168 మంది హై కోర్టును ఆశ్రయించారన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు , ఉన్నతాధికారులు నాసన్ నిర్మాణం పనుల పర్యవేక్షణ కోసం వస్తున్నారే తప్ప దళితులకు ఇవ్వాల్సిన పునరావాసం గురించి మాట్లాడలేదని వాపోయారు. తక్షణం పునరావాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కి అందజేశారు. స్పందించిన మంత్రి సంబందించిన నిర్వాసితులకు తక్షణ చెల్లింపులకు అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు నిర్వాసితుల విషయంపై మంత్రిని కలసి వినతిపత్రం ఇస్తామని నాయకులు వారం ముందే అధికారులను అనుమతులు అడిగితే తరువాత చెప్పుతామన్న వారుఉన్నఫలంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ప్రవీణ్ , పెద్దన్న , జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ , జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌ను శనివారం తెల్లవారు జామున రెండు గంటల సమయంలో వారి ఇళ్ల వద్ద అరెస్ట్ చేసి పెనుకొండ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కదిరిప్ప , కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ , సిఐటియు నాయకులు కొండా వెంకటేష్ తదతరులు దళిత నిర్వాసిత రైతులతో కలిసి పోలీసుల కన్నుగప్పి ఒక్కసారిగా నాసన్ ప్రధాన గేట్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులను వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నం చేశారు. అయితే సిఐ సుబ్బరాయుడు జోక్యం చేసుకొని పెనుగొండ డీఎస్పీ హుస్సేన్ పీరా సమక్షంలో మంత్రికి వినతిపత్రం ఇవ్వటానికి ముగ్గురు నాయకులను అనుమతించారు. దీంతో నాయకులు నిర్వాసితుల సమస్యలతో పాటు పెనుగొండ రెవిన్యూ డివిజన్లో పలు మండలాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇళు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని వారికి పట్టాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే చిలుమత్తూరులో 400 మంది ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్న చోటే వారికి ఇళ్ల స్థలాల హక్కులు కల్పించాలని, రొద్దంలో పేదల స్వాధీన అనుభవంలో ఉన్న ప్రభుత్వ సాగు భూములకు హక్కులు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా మంత్రి కలెక్టర్‌ను ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు అచ్చమ్మ, గంగమ్మ, అంజనప్ప, రామాంజనమ్మ, వెంకటలక్ష్మమ్మ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిన్ పురోగతిపై అధికారులతో చర్చిస్తున్న మంత్రి

వేగవంతంగా 'నాసిన్' పనులు

ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రజాశక్తి గోరంట్ల రూరల్

గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఏర్పాటు చేస్తున్న జాతీయ కస్టమ్స్ పరోక్ష పన్నులు మరియు మాదక ద్రవ్యాల అకాడమీ (నాసిన్) పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రత్యేక ఆర్థిక శాఖ కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్ తదితరులతో కలిసి నాసిన్ కేంద్రాన్ని శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా నాసిన్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న (ఐఆర్ఎస్) ఇండియన్ రెవెన్యూ సర్వీస్ శిక్షణ కేంద్రానికి సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. తొలుత నాసిన్ అకాడమిలో జరుగుతున్న పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐఆర్ఎస్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పనులకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన పనుల అభివృద్ధిపై ఆయా శాఖల ద్వారా ఆరా తీశారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నాసిన్ వరకు 34.15 కిలోమీటర్ల మేరకు నీటి సరఫరా పైపు లైన్ల పనులు ఏదశకు చేరుకున్నాయని ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోనీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే పాలసముద్రం చెరువు అభివృద్ధికి సంబంధించి రూ. 4. 32 కోట్ల అంచాన వ్యయంతో నివేదికలను ఇదివరకే ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో పాలసముద్రం చెరువుల తూముల మరమ్మతులు, కట్టల పటిష్టత చర్యలు, నీటి సరఫరా కాలువల మరమ్మతులు, చెరువు సామర్థ్యం పెంచడానికి అవసరమైన చర్యలపై మైనర్ ఇరిగేషన్ గంగాధర్, లక్ష్మి నారాయణతో చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారాలతో నాసిన్ మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. నాసిన్ కేంద్రంలో త్వరలోనే ప్రారంభం కానున్న ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ శిక్షణ కేంద్రంలో అన్ని వసతుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఐఎఎస్, ఐపిఎస్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు లాగానే మన రాష్ట్రానికి ఐఆర్ఎస్ మంజూరు కావడం శుభ పరిణామమని అన్నారు. నాసిన్ లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యను అందించి ప్రోత్సహించే దిశగా త్వరలోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. స్థానికుల కుటుంబాల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయంలో వీలైనంతగా ప్రవేశ అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. అంతకుముందు నాసిన్ పరిశీలించడానికి విచ్చేసిన మంత్రికి జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, సబ్ కలెక్టర్ కార్తిక్, కేంద్ర రెవెన్యూ సెక్రెటరీ సంజయ్ మల్హోత్రా, సిబిఐసి చైర్మన్ సంజయ్ అగర్వాల్, మెంబర్ అలోక్ శుక్లా,డైరెక్టర్ జనరల్ నాసిన్ ఆర్ కె రాఘవన్, ప్రిన్సిపల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్, ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి నారాయణస్వామి తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ హుస్సేన్ పీరా, డిఇఒ మీనాక్షి, సిపిఒ విజయకుమార్, రైల్వే శాఖ నాగభూషణం, ఏపీఎస్పీడీసీఎల్ షణ్ముఖం, నేషనల్ హైవే శ్రావణ్ కుమార్, నాసిన్ మేనేజర్ శ్రీకాంత్, గోరంట్ల తహశీల్దార్ రంగనాయకులు, సోమందేపల్లి తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి సోదాల వెనుక అధికార పార్టీ కౌన్సిలర్ల హస్తం..?

రెండో రోజూ సెక్షన్ హెడ్‌ల గైర్హాజరు

హిందూపురం మున్సిపల్ కార్యాలయం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపాలిటీలో గత రెండు రోజులుగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోదాల వెనుక అధికార పార్టీ కౌన్సిలర్ల హస్తమున్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ కౌన్సిలర్లలో కొంతమంది ముఖ్యపాత్ర పోషిస్తు ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ముఖ్య నేతలను ఒత్తిడి తీసుకువచ్చి ఒక్క టౌన్ ప్లాన్ విభాగంలోనే సోదాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. పురపాలక సంఘంలో టౌన్ ప్లానింగ్ విభాగంతో పాటు పరిపాలన, పారిశుధ్యం, ఇంజనీరింగ్, రెవిన్యూ, అకౌంటింగ్, మెప్మా విభాగాలు ఉన్నప్పటికీ కేవలం ఒక్క టౌన్ ప్లానింగ్ విభాగం పైనే ఏసీబీ సోదాలు నిర్వహించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ విభాగంలో మున్సిపల్ కమిషనర్ సంతకాలను ఫోర్జరీ చేసి ఇంటి గుత్తలను బదిలీ చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని కౌన్సిల్ సమావేశంలోనే కౌన్సిలర్లు కోరినప్పటికీ ఎటువంటి విచారణ జరగలేదు. పురపాలక సంఘం వారు నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయం, కూరగాయల మార్కెట్ తో పాటు పురపాలక సంఘం వారు స్వాధీనం చేసుకున్న రాజీవ్ ట్రస్ట్ భవనాల కేటాయింపు వరకు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఏడవ వార్డు కౌన్సిలర్ నాసిర భాను తన భర్త షఫీ తో కలిసి గత నెల జరిగిన కౌన్సిల్ సమావేశ సమయంలో కౌన్సిల్ హాల్ ఎదుట నిరసన తెలిపారు. వీటితోపాటు పారిశుధ్య విభాగంలో ఈ సంవత్సరం మే నెలలో చెత్త సేకరణ కోసం వినియోగించే వాహనాల డీజిల్ బిల్లు రూ. 3 లక్షలు ఉంటే అది ఆగస్టు వచ్చేసరికి రూ. 6 లక్షలకు పెంచారు. అన్నే వాహనాలు, అంతే డీజిల్ అయినప్పటికీ నెలకు రూ. 1 లక్ష చొప్పున మూడు నెలల్లో మూడు లక్షల వరకు డీజిల్ బిల్లులో పెంచారు. మెప్మా విభాగంలో మహిళలకు రుణాలు ఇప్పించాలంటే సిఒలకు, ఆర్ పి లకు మహిళా సంఘాల వారు ముడుపులు ఇచ్చుకోవాల్సిందేనన్న బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇంజనీరింగ్ విభాగంలోకి వస్తే అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. నూతనంగా మురుగు కాలువ నిర్మాణం చేసి, వాటి బిల్లులు మంజూరు కాకనే నిర్మాణం చేసిన మురుగు కాలువలు బీటలు వాలుతున్నప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఇకపోతే పరిపాలన, అకౌంటింగ్ విభాగాలను చూస్తే ముడుపులు ఇవ్వనిదే ఫైల్స్ ముందుకు కదలడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అన్ని విభాగంలోనూ అవినీతి తాండవిస్తున్నప్పటికీ ఒక్క టౌన్ ప్లానింగ్ విభాగం పైనే కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులపై ఫిర్యాదులు చేయించి సోదాలు నిర్వహింపజేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆయా విభాగాల సెక్షన్ అధికారులు సైతం శనివారం సైతం కార్యాలయానికి రాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్ల అండదండలతో పురపాలక సంఘంలో అన్ని విభాగాల్లోనూ అవినీతి తాండవిస్తోందన్న బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరిగిన ఏసీబీ సోదాలు అన్ని విభాగాల్లోనూ నిర్వహిస్తే పెద్ద ఎత్తున అవినీతి బయటపడే అవకాశాలు ఉంది.

రెండో రోజూ కొనసాగిన దాడులు

హిందూపురం పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో రెండో రోజు శనివారం సైతం ఎసిబి అధికారులు సోదాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు భవన నిర్మాణాల అనుమతుల కోసం చేసిన దరఖాస్తులను పరిశీలించారు. దీంతో పాటు క్షేత్ర స్థాయిలో వెళ్లి భవనాలను పరిశీలించారు. హిందూపురం టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై సమగ్రంగా నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐ మోహన్ ప్రసాదసిఐలు ప్రభాకర్, శాంతిలాల్, ఎస్ఐ నరేంద్రతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులను విచారిస్తున్న ఎసిబి అధికారులు

కరువు సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-మడకశిర

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి విమర్శించారు. పట్టణంలోని బాలాజీ నగర్ పార్టీ కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 21 కరువు మండలాలను మాత్రమే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ నెల 6వ తేదీ టిడిపి కరువు పరిశీలన బృందం మండల పరిధిలోని ఉగ్రేపల్లి, కోడిగానిపల్లి, బేగార్లపల్లి, తదితర గ్రామాల్లో పర్యటిస్తుందని, ఆ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి ఓంకార్‌స్వామి, కృష్ణమూర్తి, రవికుమార్, భక్తర్‌సాబ్, శ్రీనివాస్, రామాంజనేయులు, గోవిందప్ప, నగేష్, కాంతరాజు, శ్రీరామప్ప పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 7న పుట్టపర్తి కి వస్తున్న సందర్భంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. ఈసమావేశంలో కలెక్టర్ అరుణ్ బాబుతో పాటు ఎంపీ గోరంట్ల మాధవ్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎస్పీ మాధవరెడ్డి, ఉమ్మడి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం నిధులు ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి విడుదల చేస్తారని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ 6వ తేదీలోపు ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను పుట్టపర్తి శివారు ప్రాంతంలోని వైస్ జంక్షన్ లో ఉన్న బహిరంగ సభ వేదికను వాహనాల పార్కింగ్ విమానాశ్రయం తదితర ప్రదేశాలను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వాహన పార్కింగ్ ఇబ్బంది లేకుండా చేయాలని హాజరవుతున్న ప్రజలకు ప్రాథమిక ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుబ్బారావు, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఒ కృష్ణారెడ్డి, పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, పట్టు పరిశ్రమల జెడి పద్మమ్మ, ఎస్ఇ రషీద్ ఖాన్, భూ సర్వే లాండ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంవైపి పీడీ సుదర్శన్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి, సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, డిపిఒ విజయ్ కుమార్, బి సి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, చేనేత జౌళి శాఖ అధికారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి

పుట్టపర్తి రూరల్: ఈ నెల 7న్న పుట్టపర్తిలో సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లను డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. బహిరంగ సభ జరిగే ప్రశాంతి గ్రామంలోని వై- జంక్షన్లోని సభా ప్రాంగణాన్ని బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని ఎస్పీని ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో సీఎం సభ భద్రత ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డీఎస్పీ వాసుదేవన్, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐలు కొండారెడ్డి, రాగిరి రామయ్య, ఆర్ఐలు టైటాస్, నారాయణ, ఎస్‌బి ఎస్ఐలు విష్ణు, ప్రదీప్ కుమార్, వీరేశ్, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వైసిపి హయాంలోనే సామాజిక న్యాయం

ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

హాజరైన జనం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసేది కేవలం వైసిపి ప్రభుత్వమేనని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. వైసిపి చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్రను శనివారం ధర్మవరం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జయరాం, మాజీ మంత్రి అనిల్ యాదవ్, పెనుకొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి శంకర్ నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బీసీల ప్రయోజనాల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారిని సమాజంలో తలెత్తుకునేలా చేశారన్నారు. 70 నుంచి 80 శాతం మంది బిసి ఎస్సి ఎస్టీ మైనార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రులుగా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ దత్తపుత్రుడు చంద్రబాబును గెలిపించడం కోసం తన పార్టీని పణంగా పెట్టడంతో ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన వస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ టిడిపి కేవలం కమ్మ సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాంరెడ్డి, పట్టణ వార్డు కౌన్సిలర్లు, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, హిందూపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం,వేముల జయరాం రెడ్డి, భాగ్యలక్ష్మి కేశవరెడ్డి, మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, పురుషోత్తం రెడ్డి, పెనుజూరి నాగరాజు, కడప రంగస్వామి, చింత ఎల్లయ్య, సరితల ఆశాబీ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సీన, నీలూరి ప్రకాష్,ఈశ్వర్ రెడ్డి, కాచర్ల అంజి,చాంద్ బాషా, సరితల భాష, కష్ణాపురం జమీర్, తోపుదుర్తి వెంకట రాముడు నియోజకవర్గంలోని సర్పంచులు, కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలతో పాటు అధికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సరితాల బాషా ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభకు 28 వ వార్డు కేతిరెడ్డి కాలనీ ఇన్‌ఛార్జి సరితాల భాష ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ చేపట్టారు. పెద్ద ఎత్తున ఆటోలతో ద్విచక్ర వాహనాలతో బస్సుయాత్ర కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా సరితాల బాషా మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకే కాకుండా అన్ని వర్గాల వారికి సముచిత ప్రత్యేక స్థానం కలిపించారని అన్నారు. కేతిరెడ్డి నాయకత్వంలో వైసిపిలో నాయకుడుగా పనిచేస్తున్నందుకు తాను గర్వపడుతున్నానని అన్నారు. ఈ ర్యాలీలో వైసిపి నాయకులు మేడాపురం అశోక్, చంద్ర, గోపనసూరి, కొండారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నిరుగంటి నారాయణస్వామి, శ్రీరాములు, ఎర్ర బాషా, ఓబులేసు, బాషా, ప్రసాద్, ముత్యాలు, శివ, నరసింహాతో పాటు అధికసంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సరితాల బాషా ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ

సిఎం పర్యటనను జయప్రదం చేద్దాం

వైసిపి ఎమ్మెల్యేలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

ఈ నెల 7వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టపర్తి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఆయన అధికారు లు, వైసిపి శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతులకు ఐదో సంవత్సరం రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు పుట్టపర్తి వస్తున్న సిఎం జగన్‌కి ఘనంగా స్వాగతం పలకాలని సూచించారు. బహిరంగ సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ బరాన్‌సాబ్, ఇఒఆర్‌డి సిద్ధారెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, శంకర్, జగన్, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

బుక్కపట్నం : సిఎం జగన్ పర్యటనపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ ఛైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి శ్రీలతగోవర్ధన్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, పతంజలి, నాగభూష ణం, ఈశ్వర్, నారాయణస్వామి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి : సిఎం జగన్ పుట్టపర్తి పర్యటనపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో మండల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : సిఎం జగన్ పర్యటనపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సిఎం సభకు హాజర య్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కమిషనర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ, మెప్మా సిబ్బంది, వైసిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రెడ్డి జెఎసి సంఘంతో ఇనాయతుల్లా భేటీ

ఇనాయతుల్లాను సన్మానిస్తున్న రెడ్డి జెఎసి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రముఖ వ్యాపారి ఇనాయతుల్లా శనివారం రెడ్డి జెఎసి నాయకులతో రెడ్డి జెఎసి కార్యాలయం లో భేటీ అయ్యారు. ఇనాయతుల్లాకు రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి, నాయకులు స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, రెడ్డి జెఎసి తరపున సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఇనాయతుల్లా కోరగా సంపూర్ణ మద్దతు ఇస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డి జెఎసి నాయకులు వై.నరసింహారెడ్డి, సుబ్బిరెడ్డిపల్లి సుబ్బిరెడ్డి, గలిబిపల్లి మదనగోపాల్‌రెడ్డి, దేవనహళ్లి రామానుజన్‌రెడ్డి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాచపల్లి రమేష్‌రెడ్డి, పోచనపల్లి రాజశేఖర్‌రెడ్డి, ముదిరెడ్డిపల్లి ఆనంద్‌రెడ్డి, నాగేపల్లి వెంకటరామ్‌రెడ్డి, బీరేపల్లి తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు గడువులోపు పూర్తవ్వాలి

ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమైన పిఆర్ ఎస్ఇ గోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గంలోని ఐదు మండలాల కు ప్రభుత్వం మంజూరు చేసిన భవనాలను గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ గోపాల్‌రెడ్డి ఆదేశించారు. పట్టణంలోని పంచాయ తీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన సబ్ డివిజన్ పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు, నాడు-నేడు పనులు, గడప గపకూ మన ప్రభుత్వంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లు, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ కోచింగ్ సెంటర్‌లో ఐఐటి, నీట్ శిక్షణ

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని శ్రీనివాస రామానుజన్ కోచింగ్ సెంటర్‌లో ఐఐటి, నీట్ విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్న ట్లు కరస్పాండెంట్ నరసింహాచారి తెలిపారు పట్టణంలోని కోచింగ్ సెంటర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటి, నీట్, జెఈఈ, ఇఎపి సెట్, 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు టెక్నో సి-బ్యాచ్, ఐపిఎల్-బ్యాచ్, 4, 5 తరగతుల విద్యార్థులకు నవోదయ కోచింగ్ ఇస్తామని తెలిపారు. విశ్వభారతి టాలెంట్ టెస్టులో తమ విద్యార్థులు హాసిని, నిహారిక స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించారన్నారు. ఐపిఎల్ టాలెంట్ టెస్టులో తమ విద్యార్థి దేవీదీప్ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిందన్నారు. హైదరాబాద్, విజయవాడ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఇక్కడ కోచింగ్ ఇస్తామని తెలిపారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-బత్తలపల్లి

వైసిపి పాలనలో అభివృద్ధి వెతికినా కనిపించదని, కానీ ప్రచారం మాత్రం ఘనంగా ఉంటుందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఎద్దేవా చేశారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా శనివారం ఆయన మండల పరిధిలోని అప్రాచెరువు గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామస్తులు శ్రీరామ్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించి పల్లెలను అభివృద్ధికి దూరం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రజలకు అందిస్తామన్నారు. వైసిపి కుట్ర రాజకీయాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. ఆయన వెంట గోనుగుంట్ల విజయ్‌కుమార్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, చిదంబర్‌రెడ్డి, సూరి, తదితరులు పాల్గొన్నారు

మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్

హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీగా నరసయ్య

మడకశిర : గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి పిడిగా కెఎన్.నరసయ్యను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో డిఆర్‌డిఎ పిడిగా పని చేస్తున్న నరసయ్యకు గృహ నిర్మాణ శాఖ పిడి బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ మేరకు కలెక్టర్ అరుణ్‌బాబుకు నివేదిక అందినట్లు సమాచారం. అమరాపురం మండల పరిధిలోని గౌడనకుంట గ్రామానికి చెందిన చెందిన నరసయ్య ను హౌసింగ్ ఇన్‌ఛార్జి పిడిగా నియమించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'జగనన్న భూరక్ష'పై గ్రామసభ

సోమందేపల్లి: స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శనివారం సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో 'జగనన్న భూరక్ష'పై గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ 'జగనన్న భూరక్ష' ద్వారా భూమి కలిగిన ప్రతి రైతుకీ, గృహాలకూ వారికి ఉన్న ఆధారాల మేరకు స్పష్టమైన హద్దులు ఏర్పరిచి హక్కు పత్రం అందజేస్తామ న్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగిం చుకొని వారి ఆస్తికి సంబంధించిన స్పష్టమైన హద్దు లు, సంబంధిత పత్రాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి నాగరాజురావు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు అభినందనలు

అమరాపురం : మండల పరిధిలోని వి.అగ్రహారం గ్రామ సచివాలయ ఆపదమిత్ర వాలంటీర్ సోమశేఖర్‌కు శనివారం ఎంపిడిఒ మునిస్వామి, కాంట్రాక్టర్లు రాణాప్రతాప్, శివరామేగౌడ్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ సోమశేఖర్ వారం రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన 'మేరా మట్టి- మేరా దేశ్' కార్యక్రమంలో పాల్గొని మండలంలోని వాలంటీర్లకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా సోమశేఖర్ కేంద్ర ప్రభుత్వం తరపున అందించిన జ్ఞాపికను ఎంపిడిఒ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎపిఒ గోపాల్, టెక్నికల్ అసిస్టెంట్ తిరుమలగౌడ్, మద్దనకుంట నాగరాజు, ఉపాధి కంప్యూటర్ ఆపరేటర్ రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

గుడిబండ : స్థానిక జడ్పి హైస్కూల్‌లో జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 164 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని ఆపరేషన్ కోసం బెంగళూరుకు తరలించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు వరప్రసాద్ తెలిపారు. పాత్రికేయుడు షబ్బీర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహించి నట్లు వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, న్యాయవాది శివకుమార్, మునిప్రతాప్, ట్రస్ట్ సభ్యులు శివన్న, రవికుమార్, గోపాల్, పాత్రికేయుడు షబ్బీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం కృషితో ఎదగాలి

ఆర్‌డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్

గాండ్లపెంట : మహిళలు స్వయం కృషితోనే ఎదగాలని ఆర్‌డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ సూచించారు. స్థానిక ఆర్‌డిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శానిటరీ నాప్కిన్ మిషన్లను శనివారం ముఖ్యఅతిథి విశాలఫెర్రర్ ప్రారంభించా రు. ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో ఎదగాలని ఉద్దేశంతో దాదాపు రూ. 26 లక్షలతో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సెంటర్ ద్వారా తయారు చేసిన వస్తువులను దుకాణాలకు చేరవేసి తద్వారా వచ్చిన లాభాలు సమానంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, స్పెయిన్ దేశాయురాలు హిటాటీ, ఎటిఎల్ కృష్ణ, ఆర్‌డిటి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మండల పరిధిలోని అగ్రంపల్లి వద్ద శనివారం రాత్రి బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

అభివృద్ధే అజెండా అయ్యేనా..?



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దేశంలోనే అత్యంత వెనుకబడింది అనంతపు రం జిల్లా. ప్రభుత్వాలు మారుతున్నా ఈ జిల్లావాసుల తలరా తలు మారడం లేదు. రైతు ఆత్మహత్యల పరంపర సాగుతూనే ఉన్నాయి. ఉపాధి కోసం వలసలు కొనసాగుతూనే ఉన్నా యి. ఈ ఏడాదీ జిల్లాలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులే నెలకొ న్నాయి. అయితే కరువు మండలాల ప్రకటనలోనూ అన్యా యమే జరిగింది. అనంతపురం జిల్లాలో మూడు మండలా ల్లో కరువు ప్రకటన లేదు. సత్యసాయి జిల్లాలో 11 మండలా లు కరువు మండలాలు ప్రకటించలేదు. అన్ని చోట్ల ఒకే పరిస్థితులున్నప్పటికీ ఈ మండలాలను కరువు మండలాలు ప్రకటించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు ఈ రకంగా రైతులను దెబ్బతీస్తుంటే... పాలకులు నిర్లక్ష్యం మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ ప్రాంతాభివృద్ధిపై దృష్టి సారించడం లేదు. ఈ అంశాన్ని సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరీలో ప్రజల కు వివరించే ప్రయత్నం చేసింది. మూడు రోజులపాటు ఉమ్మ డి అనంతపురం జిల్లాలో ఈ యాత్ర సాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ నేతృత్వంలో సాగిన ఈ యాత్రలో జిల్లా అభివృద్ధి, పాలకుల నిర్లక్ష్యంపై గురించి ప్రజలకు వివరించారు. సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అంతక మునుపు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనూ సమగ్రాభివృద్ధిపై మేధావులు, సామాజికవేత్తలు తదితరులతో చర్చావేదిక సైతం నిర్వహించారు. ఇందులో వచ్చిన అంశాలతో సమగ్రాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ప్రభుత్వం ముందుంచే యోచనలోనుంది. ఎన్నికల సమయంలో దీనిపై ప్రచారోద్యమాన్ని సైతం చేపట్టాలని భావిస్తోంది. ఎందుకంటే ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత అంశాలపై ఎక్కువగా దృష్టి మళ్లిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలను రాజకీయ అజెండాలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తంది. ఇదే సమయం లో ఈ వారంలో పెనుకొండ, కల్లూరుల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు బలవంతంగా తొలగించడం చర్చనీ యాంశమైంది. ప్రధానంగా కల్లూరులో నాలుగేళ్లుగా నిరుపేదలు నివసిస్తుంటే వారి ఇళ్లను తెల్లవారుజామునే వెళ్లి కూల్చివేయడం పట్ల విపక్షాలు మండిపడుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు 90 ఎకరాలు పెద్దలు ఆక్రమిం చుకుని అమ్మేసుకున్నా పట్టించుకోకుండా నిరుపేదలున్న ఇళ్లను మాత్రమే కూల్చివేయడాన్ని తప్పుబడుతున్నారు. దీనిపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సైతం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం స్పందించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో దీనిపై ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు. పేదల పక్షమని చెప్పే ప్రభుత్వం పేదల గుడిసెలను ఈ రకంగా కూల్చేస్తుండటం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్లూరులో నివాసం ఏర్పాటు చేసుకున్న 132 కుటుంబాలు కూడా గిరిజన సంచరా జాతులే అధికంగానున్నాయి. సర్కార్ ఆట ఆడించేవారు, పశు పోషణ చేసుకునే వృత్తిలోనున్న వారే అధికంగా ఉన్నారు. వీరందరూ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఆలోచనలోనున్నారు. ఇటువంటి నిరుపేదల పట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ప్రతి ఒక్కరు తప్పుబడుతున్నారు. ముఖ్యమంత్రి చెప్పే క్లాస్ స్ట్రగుల్ మాట అర్థమిదేనా అని ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలకు హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి-కొత్తచెరువు

రాష్ట్ర స్థాయి 31వ బాలల సైన్స్ కాంగ్రెస్ శాస్త్రీయ ప్రాజెక్టు ఎంపికైన విద్యార్థులను డిఇఒ మీనాక్షి అభినందిం చారు. స్థానిక జడ్పి హైస్కూల్‌లో శనివారం కేంద్ర, రాష్ట్ర శాస్త్ర సాంకేతిక సమాచార మండలిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ శాస్త్రీయ ప్రాజెక్టు పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లాలోని యాజమాన్య పాఠశాలల నుంచి బాల శాస్త్రవేత్తలు పాల్గొని 107 ప్రాజెక్టులను ప్రద ర్శించగా 7 రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వారిలో అగళి మోడల్ స్కూల్ నుంచి యశ్వంత్, డివిడి బిఎస్ చిన్మయ, హిందూపురం నుంచి విష్ణు సహ స్ర, తంగేడుకుంట నుంచి హర్షవర్ధన్, బుల్లసముద్రం నుంచి మహమ్మద్ అనాజ్, ఉప్పలపాడు నుంచి ప్రవల్లిక, ధనాపూర్ నుంచి మంజుల, బండ్లపల్లి నుంచి పరిమళ ఎంపికయ్యారని, వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీలు నిర్వహించిన జిల్లా అధికారులను ఆమె అభినందించారు. విద్యార్థు లు భవిష్యత్తులో బాల శాస్త్రవేత్తలుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ విద్యాశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా అకాడమీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, రీసెర్చ్ పర్సన్ మల్లికార్జున, నాగరాజు, వెంకటేష్, ప్రభాకర్, పాల్గొన్నారు.

6న టిడిపి కరువు పరిశీలన బృందం పర్యటన

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

ప్రజాశక్తి -పెనుకొండ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాభా వంతో ఎండిన పంటలను పరిశీలించేందుకు ఈ నెల 6వ తేదీ టిడిపి కరువు పరిశీలన బృందం పర్యటి స్తుందని, ఆ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పిలుపునిచ్చా రు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, తదితరుల బృందం మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో పర్యటిస్తుందన్నారు. నిబంధనల మేరకు అక్టోబర్ ఆఖరు నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటించి అందుకనుగుణంగా కరువు సహాయ చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అక్టోబర్ 31వ తేదీ రాత్రే కరువు మండలాలను ప్రకటించడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కరువు తీవ్రంగా ఉన్నా అరకొరగా కరువు మండలాలను గుర్తించడం దుర్మార్గమన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపాలిటీని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని వైసిపి ఇన్‌ఛార్జి దీపిక తెలిపారు. పట్టణంలోని లక్ష్మీపురంలోని నానెప్పనగర్‌లో శనివారం ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి రూ. 35లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు, మురుగు కాలువ నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పనులను నాణ్యతగా గడువులోపు పూర్తి చేయించా లని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బలరాంరెడ్డి, జబీవుల్లా, టౌన్ కన్వీనర్ వాల్మీకి నరేష్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు షాజియా, రహమత్‌బి, మల్లికార్జున, నాగేంద్రబాబు, షేక్ రేష్మబాను, వార్డు ఇన్‌ఛార్జులు మల్లికాబను, డిష్ చాంద్, దాదు, కోఆప్షన్ మెంబర్ కాంతమ్మ, నాయకులు కిరోసిన్‌బాబు, తిమ్మారెడ్డి, సహేరాబాను, భారతి, రమణ, చైతన్యగంగిరెడ్డి, గాయత్రీ దేవస్థాన ఆలయ కమిటీ అధ్యక్షులు రంగారావు, డాక్టర్ స్వరూప్, మణికంత, బద్రి, మానేంపల్లి ఆదర్శ్, శివరామిరెడ్డి, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ అధ్యక్షులుగా అంజాద్

అంజాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ఆటోనగర్ ఎన్నికలు శనివారం ప్రశాం తంగా ముగిశాయి. ఎన్నికల కమిటీ గౌరవాధ్యక్షులు శంకరప్ప, బషీర్, రషీద్, వెంకటేష్, మల్లికార్జున, ఇర్షాద్ సమక్షంలో పోలింగ్ నిర్వహించారు. మొత్తం 576 ఓట్లు ఉండగా అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడ్డారు. 534 ఓట్లు పోలయ్యాయి. అందులో అంజాద్‌కు 302, రహమత్‌కు 16, ఇస్మాయిల్‌కు 206 ఓట్లు వచ్చాయి. దీంతో అంజాద్ 85 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఆటోనగర్ అధ్యక్షులుగా అంజాద్‌ను ప్రకటించారు. అంజాద్ మాట్లాడుతూ అందరినీ సమన్వయం చేసుకొని ఆటోనగర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టూటౌన్ సిఐ వలీబాషా ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అంజాద్‌ను ఆటోనగర్ కార్మికులతో పాటు ఇతర పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

చంద్రబాబు విజనరీ నాయకుడు

ధర్మవరం టౌన్ : టిడిపి అధినేత చంద్రబాబు విజన్ ఉన్న మహోన్నత నేత అని తెలుగు మహిళా జిల్లా కార్యదర్శి కత్తుల సునీత, 18వ వార్డు ఇన్‌ఛార్జి కత్తుల బాట్టీ పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా శనివారం వారు పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు, మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు అజెండా అన్నారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు పూజారి నిర్మల, సూర్యనారాయణ, శామీమ్, ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెబ్ దాడులు

పుట్టపర్తి రూరల్ : ఇసుక, మద్యం అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. సెబ్ అధికారులు తనకల్లు స్టేషన్ పరిధిలో ఒకరిని అరెస్టు చేసి ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులకు అప్పగించారు. డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పుట్టపర్తి సెబ్ స్టేషన్ పరిధిలో ఇద్దరిని అరెస్టు చేసి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. గుడ్డంపల్లితండా, ముదిగుబ్బ మండలంలో 70 లీటర్ల బెల్లం ఊటను, బత్తలపల్లి తండా, కదిరి మండలంలో 150 లీటర్ల బెల్లం ఊట పారబోశారు.

మంత్రులను కలిసిన ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : సిఎం జగన్ పర్యటన సందర్భంగా పుట్టపర్తికి వచ్చిన మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాంను శనివారం ఎస్పీ మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసన్ కంపెనీ పరిశీలనకు వచ్చిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎస్పీ పాలసముద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

మంత్రి పెద్దిరెడ్డికి బొకే ఇస్తున్న ఎస్పీ మాధవ్‌రెడ్డి

CHANGE OF NAME
I KADIRI CHAND BASHA (old name S/o SHAIK IMAM KHASIM SAB Residing at D.No 10-1098-497-1, Nizamvali Colony, Kadiri Town, Sri Satya Sai Dist A.P 515591. I have Changed my name as SHAIK MAHABOOB BASHA (new name) and Also my Spouse Name Changed from KADIR NOORJAHAN (old name) to SHAIK REHANA (New name) for all purposes

సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్

పెనుకొండ : గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం వద్ద నాసన్ సంస్థ రివ్యూ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో శనివారం ఉదయం పోలీసులు పెనుకొండ సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, సిపిఎం మండల కార్యదర్శి రమేష్, తదితరులను పెనుకొండ పోలీస్‌స్టేషన్ కు తరలించారు.

సిపిఎం నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచిన పోలీసులు

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:554/2019

Between:
వడితి కాంతమ్మ బాయి, W/o వి.లక్ష్మి రామ్‌నాయక్ మలకవేమల క్రాస్, ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
పీట్ల ఆంజినేయులు ...ప్రతివాది
ప్రతివాదికి దావా నోటీసు
To,
పీట్ల ఆంజినేయులు S/o పి.నాగప్ప, సానేవారిపల్లి గ్రామం, ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీ పైన వడితి కాంతమ్మ బాయి, తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేసినారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 14/11/2023వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొా నవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:14/11/2023
స్థలం:కదిరి
కె.గంగాధర, బి.కామ్., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:274/2020

Between:
కొత్తపల్లి గంగాచారి @చిట్టి S/o కె.గంగాదరచారి, డోర్ నెం:1-399, మెయిన్ రోడ్, ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...వాది
మరియు
జి.కమలమ్మ ...ప్రతివాది
ప్రతివాదికి దావా నోటీసు
To,
జి.కమలమ్మ W/o జి.ఏసుపాదం, డోర్ నెం:1-108, మంగళవాడక గ్రామం,ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీ పైన వాది అయినటువంటి కొత్తపల్లి గంగాచారి @చిట్టి తన బాకీ వసూలు నిమిత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 28/11/2023వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:28/11/2023
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:193/2018

Between:
కుమ్మరసాని లక్ష్మిపతి S/o కె.చిన్న సుబ్బన్న, డోర్ నెం:2-24 రెక్కమాను గ్రామం, ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...వాది
మరియు
అరవేటి మల్లమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు
1,3,4వ ప్రతివాదులకు దావా నోటీసులు
To,
D1: అరవేటి మల్లమ్మ W/o అరవేటి నారాయణరెడ్డి
D3: అరవేటి జశ్వంత్‌రెడ్డి S/o ఎ.మల్లిరెడ్డి
D4: అరవేటి నికిలేశ్వరరెడ్డి S/o ఎ.మల్లిరెడ్డి, డోర్ నెం:1-1135-3ఇ, అడపాల వీధి, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా,
అను మీ పైన కమ్మరసాని లక్ష్మిపతి, తన బాకీ వసూలు నిమిత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 28/11/2023వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:28/11/2023
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:640/2022

Between:
1.కొమ్మిరి నారాయణ S/o అక్కులప్ప,
2.ఇడగొట్టు దేవి W/o యస్.శేఖర్, డోర్ నెం:10-1098-231, నిజామవలి కాలనీ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా ...వాదులు
మరియు
ఉప్పుతేళ్ల గంగులప్ప మరియు ఇతరులు ...ప్రతివాదులు
3వ ప్రతివాదికి దావా నోటీసు
To,
D3: ఉప్పుతేళ్ల వెంకట శివమ్మ W/o వెంకటరమణ, డోర్ నెం:3-208, మిట్టపల్లి గ్రామం, ఓ.డి చెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీ పైన కొమ్మినేని నారాయణ, ఇడగొట్టు దేవి, పై వారి కోర్టు నందు ఆస్తిలో తమ భాగ పరిష్కార నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 27/11/2023వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:27/11/2023
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదులపరం వకీలు, కదిరి.

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.NO:50/2022, E.P.NO:38/2018, O.S.NO:33/2006

Between:
గజ్జల గోవిందరెడ్డి, S/o నారాయణ రెడ్డి, జీనులకుంట గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...D.Hr
మరియు
రాళ్లపల్లి అల్లాబక్స్ మరియు ఇతరులు ...J.Drs
J.Drs No:3 to 7 కు నోటీసులు
To,
R3: రాళ్లపల్లి హానిఫా D/o రాళ్లపల్లి అల్లాబక్స్,
R4: రాళ్లపల్లి అమ్మాజాన్ D/o రాళ్లపల్లి అల్లాబక్స్,
R5: రాళ్లపల్లి ఫైరోజా D/o రాళ్లపల్లి అల్లాబక్స్,
R6: రాళ్లపల్లి మున్ని D/o రాళ్లపల్లి అల్లాబక్స్,
R7: రాళ్లపల్లి ఖలందర్ S/o రాళ్లపల్లి అల్లాబక్స్, జీనులకుంట గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీ పైన గజ్జల గోవిందరెడ్డి, తన డిక్రీ అమలు నిమత్తమై, పై వారి కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషన్‌లో మిమ్ములను రాళ్లపల్లి అల్లాబక్స్ వారి వారసులుగా చేర్చుటకు, పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ మీ హాజరు నిమిత్తం 14/11/2023 వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:14/11/2023
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, పిటీషనర్ తరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:688/2019

Between:
అస్లావలీ S/o Late మహబూబ్ సాబ్, డోర్ నెం:10/58 టిప్పు సుల్తాన్ వీధి, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
సయ్యద్ షాకీర్ ...ప్రతివాది
ప్రతివాదికి దావా నోటీసు
To,
సయ్యద్ షాకీర్ S/o సయ్యద్ హుస్సేన్, డోర్ నెం:10/22/2, బొరుగుల ఖాజా వీధి, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీ పైన జి.అస్లావలీ తన బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేసినారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 10/11/2023 వ తేదిన వాయిదా ఉన్నది. కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొా నవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:10/11/2023
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

జైలు పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

హిందూపురం : జైలు గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి సూచించారు. ఆమె శనివారం స్థానిక సబ్ జైలును సందర్శించి జైలు గదులు, పరిసరాలను పరిశీలించగా దుర్వాసన రావడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. అనంతరం ఖైదీల వివరాలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఖైదాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేసిన తప్పులను మళ్లీ చేసి జైలుకు రావడం వల్ల కుటుంబాలు అవమానాలకు గురి కావడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అనంతరం ఆమె రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ శారద, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

గోరంట్ల రూరల్ : ఇటీవల కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన బోయ సురేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే శంకరనారాయణ అందజేశారు. కొత్తపల్లి రేషన్ డీలర్ గోపాల్‌రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సర్పంచి నర్సిరెడ్డి, ఎంపిటిసి ఓబుళరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సమరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఎమ్మెల్యే స్వాగతం

గోరంట్ల రూరల్ : జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శనివారం మండల పరిధిలోని గుమ్మయగారిపల్లి క్రాస్‌లో ఎమ్మెల్యే శంకరనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బత్తలపల్లి : మండలంలోని పోలింగ్ కేంద్రాలను శనివారం తహశీల్దార్ యుగేశ్వరీదేవి పరిశీలించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆమె మండల కేంద్రంతో పాటు మరికొన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారున. ఆమె మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా పేరు నమో దు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తప్పు, ఒప్పులున్నా దరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలని సూచించా రు. అభ్యంతరాలున్నా తెలపాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఎలు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఆమె వెంట బిఎల్‌ఎలు, విఆర్‌ఎలు, తదితరులు ఉన్నారు.

ఖాద్రీ నృసింహుని ఆలయంలో భక్తుల రద్దీ

కదిరి అర్బన్ : పట్టణంలో వెలసిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ కనిపించింది. వారాంతపు సెలవులు కావడంతో రాష్ట్రం నుంచే కాకుండా కర్నాటకలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామి దర్శనార్థం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. తీరుమాడ వీధులు. స్వామిని ఇలవేల్పుగా పూజించే భక్తులు తలనీలాలు, తులభారం మొక్కుబడులు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం అతి శీఘ్రదర్శనం, ప్రత్యేక దర్శనం, ఉచిత దర్శనం క్యూలైన్లు ఏర్పాటుచేశారు. అనంతరం నైవేద్య ప్రసాదం వితరణ, నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఇఒ శ్రీనివాసరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ గోపాలకష్ణ తెలిపారు.

ఖాద్రీ నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గాండ్లపెంటను కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి-గాండ్లపెంట

వర్షాభావంతో రైతులు పూర్తిస్థాయిలో పంటలు నష్టపోయారని కావున గాండ్లపెంటను కరువు మండలాల జాబితాలో చేర్చాలని ఎంపిపి టి.జగన్మోహన్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ గాండ్లపెంట కరువు మండలాల జాబితాలో లేకపోవడం బాధాకరమని, తక్షణమే కరువు మండలాల జాబితాలో చేర్చాలని తీర్మానం చేస జిల్లా అధికారులకు పంపుతామని తెలిపారు. పశువైద్యాధికారి బి.చెన్నకేశవనాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు పశువులకు ముందు జాగ్రత్త టీకాలు వేయించాలన్నారు. ఎంఇఒ కృష్ణనాయక్ మాట్లాడుతూ రెండో విడత నాడు-నేడు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, పాఠశాలలకు నూతన వంట పాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ రామనాయక్, ఇఒఆర్‌డి సునీత, పిఆర్ జెఇ రెడ్డివరప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎఇఒ మంజునాథ్, జడ్పిటిసి అమరావతి, వైస్ ఎంపిపిలు గంగోజమ్మ, భారతి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎస్.ఫయాజ్ అలీ, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తున్న సబ్ జైలర్ బ్రహ్మంరెడ్డి

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం టౌన్ : స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, సద్విని యోగం చేసుకోవాలని సబ్‌జైలు సూపరింటెండెంట్ బ్రహ్మంరెడ్డి సూచించారు. స్థానిక గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోటీ పరీక్షలకు ఉపయోగడే పుస్తకాలు, గ్రూప్-1, 2 పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది శివమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

బిటెక్‌లో ప్రవేశాలకు మూడో కౌన్సిలింగ్ చేపట్టాలి

మడకశిర : ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు ప్రభుత్వం వెంటనే మూడో దఫా కౌన్సిలింగ్ నిర్వహించాలని టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు జవనడుకు రంగ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు దఫాలు నిర్వహించాల్సిన కౌన్సిలింగ్ ప్రక్రియను రెండు సార్లు నిర్వహించి చేతులెత్తేసింద న్నారు. దీంతో ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోనే 40 శాతం ఇంజినీరింగ్ సీట్లు మిగిలిపోయాయని, ఆ సీట్లను భర్తీ చేయకుండా కళాశాలల ద్వారా వ్యాపారం చేయించాలని చూస్తోందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో కౌన్సిలింగ్ చేపట్టి సకాలంలో ప్రవేశాలు కల్పించాల్సి ఉండగా 5 నెలలైనా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయడం లేదని మండిపడ్డారు. వెంటనే మూడో దఫా కౌన్సిలింగ్ నిర్వహించాలని లేనిపక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

వ్యకాసం జిల్లా అధ్యక్షుడి ముందస్తు అరెస్టు

చిలమత్తూరు : రాష్ట్ర మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 'నాసన్' కంపెనీ పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో శనివారం పోలీసులు వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్‌ను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. నాసన్ కంపెనీ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కోసం ఆయన వ్యకాసం ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా ఉద్యమాలు చేస్తున్నారు. మంత్రి పర్యటనను అడ్డుకుంటారన్న సమాచారంతో ముందస్తుగా అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మంత్రికి సమస్యను వివరించి వినతి పత్రం ఇవ్వాలనుకుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ప్రజాసంఘాల ప్రాథమిక హక్కులకు హరిస్తున్నారని మండిపడ్డారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముందస్తు అరెస్టు

ధర్మవరం టౌన్ : వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకుంటారనే ఉద్దేశంతో శనివారం పోలీసులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్‌ను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పరమేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలను సిఎం జగన్ అమలు చేయకపోగా, గతంలో ఎస్సీ ఎస్టీలకు వస్తున్న పథకాలను పూర్తిగా రద్దు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సమీపించడంతో బస్సు యాత్ర చేయడం సిగ్గుచేటన్నారు. ఏ మొఖం పెట్టుకుని బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారో వైసిపి నేతలు సమాధానం చెప్పాలన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా శనివారం మండల పరిధిలోని మరువపల్లి, రాంపురం, హనుమంపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ముందుగా పార్టీ శ్రేణులు, మహిళలు పార్థసారథికి ఘనంగా స్వాగతం పలికారు. పార్థసారథి మాట్లాడుతూ మరువపల్లి అభివృద్ధికి కట్టుబడి వున్నానని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కోటి రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు వేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసులు, మండల కన్వీనర్లు సిద్దయ్య, సిద్దలింగప్ప, టౌన్ కన్వీనర్ రవి శంకర్, నాయకులు కేశవయ్య, సుబ్బరత్నమ్మ, రొద్దం నరసింహులు, జివిపి నాయుడు, చిన్నప్పయ్య, లక్ష్మినారా యణరెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, కన్నాస్వామి, హుజూర్, అనసూయమ్మ, ఓబులేసు, నర్సింహులు, బోయ రాము, తిప్పన్న, నాగప్ప, నారాయణ, సూరి, రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న బికె పార్థసారథి, నాయకులు

సజావుగా మండల సమావేశం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి ఈటె రాము ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పంచాయతీల్లో సమస్యలపై అధికారులతో చర్చించారు. తిమ్మమాంబ మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే గ్రామైక్య సంఘాల సమావేశాలకు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాల విషయంలో ఎపిఎం నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. తిమ్మమ్మమర్రిమానులో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని సర్పంచి విష్ణుమూర్తి కోరారు. పెద్ద చెరువు, దేవర చెరువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. కదిరి-రాయచోటి ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వంరెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఒ ఆదినారాయణ, వైస్ ఎంపిపి సంపూర్ణ, ఎంపిటిసిలు కొత్త రంగారెడ్డి, మగ్బుల్‌బి, లక్ష్మీదేవి, సరస్వతి, తిమ్మారెడ్డి, కృష్ణమ్మ, సర్పంచులు ఈటె రాధ, దిల్షాద్, విష్ణుమూర్తి, నాగమునీశ్వరనాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతుల మహోత్సవం

బత్తలపల్లి : మండల పరిధిలోని యర్రాయపల్లి గ్రామంలో వెలసిన దేవాంగ చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతుల మహోత్సవ కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం గంగపూజ, అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రొద్దుటూరు దేవాంగ జ్యోతి భక్త బృందాన్ని, నల్లమాడ మండ లం పాలంవాండ్లపల్లికి చెందిన సేవ కుమారులను మంగళ వాయిద్యాలతో విడిది గృహానికి ఆహ్వానించారు. రాత్రి 12 నుంచి జ్యోతులు ఆడించడం, సేవ కుమారుల విన్యాసాలు, అన్నదాన కార్యక్రమాలు ఉనిర్వహించారు.

30న మాదిగల యుద్ధభేరి

పుట్టపర్తి క్రైమ్ : ఈ నెల 30న విజయవాడలో నిర్వహించనున్న మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సాయి ఆరామంలో 'చలో విజయ వాడ' కరపత్రాలను విడుదల చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మాట్లాడుతూ మాదిగలకు సముచిత స్థానం కల్పించే పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆచారి గంగిశెట్టి, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, జిల్లా గౌరవాధ్యక్షుడు పెడపల్లి పుట్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సోమందేపల్లి రామాంజనేయులు, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆదిశేషు, జిల్లా నాయకులు విజయకుమార్, పెనుకొండ నరసింహులు, అంజనప్ప, మేకల నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శికి మాతృ వియోగం

మడకశిర : టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి తల్లి మంగమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి మంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి పుల్లయ్యచౌదరిని పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, గణపతి, కౌన్సిలర్ ఉమాశంకర్, తిమ్మరాజు, రామాంజనేయులు, వెంకటరాజు, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం డిఎంహెచ్ఒ ఎస్‌వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు హోం బేస్డ్ న్యూ బర్న్ చిల్డ్రన్ కిట్స్(హెచ్‌బిఎంసి)ను పంపిణీ చేశారు. ఆ కిట్స్ ముఖ్య ఉద్దేశ్యం గురించి తెలిపారు. ఆశా వర్కర్స్ ఇంటింటికీ వెళ్లి 3 నెలల నుండి 18 నెలల వరకూ పిల్లల శారీరక ఎదుగుదల, లోపాలను గుర్తించాలని సూచించారు. పిల్లల్లో లోపాలు ఉంటే ఉన్నత స్థాయి ఆసుపత్రిలో చూపించేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్లు కిట్స్‌ను వెంట తీసుకెళ్లి పిల్లలను పరీక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిఎం త్రిలోక్‌నాథ్, ఆశా వర్కర్స్ జిల్లా అధికారి, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న డిఎంహెచ్ఒ కృష్ణారెడ్డి